ముందు మనకి బ్యాక్ గ్రౌండ్ రావాలి కదా! అందుచేత ఈ దిశలో,

ఓం గురవే నమః ఓం ధనాధిపతయే నమః

✡ గురువు ఉండగా ధనం వస్తే లాభం తప్ప,
లేకపోతే ఇప్పుడున్న ధనమే!

-- అన్ని రకాల సౌకర్యాలు మనకు ఇప్పుడు ఉన్నాయి.
ఎవడూ సుఖంగా లేడు.
ఆనందంగా ఉండాలంటే గురువు అనుగ్రహం కావాలి.

ఇది ఈ నవగ్రహాల యొక్క అర్థం.

✡ ఎక్కడో ఏవో గ్రహాలు అనుకోకండి. మీ శరీరంలోకి ఈ ఎనిమిది దిక్కుల నుంచి గ్రహాల యొక్క అనుగ్రహం వర్షిస్తోంది.

పై నుంచి సూర్యుడు, చుట్టూరా ఇవి 8, క్రిందన ఉన్న భూమి.

ఈ భూమ్మీద కదా నుంచొని మనమంతా చేస్తున్నాం.
అంచేత గురువుకి నమస్కారం చేసుకున్నాక,

✧ భూమికి నమస్కారం చేస్తాం.

ఓం పృథ్వీత్వయా ధృతాలోకా దేవీత్వం విష్ణునాధృతా
త్వంచ ధారయమాం దేవి పవిత్రం కురుచాసనమ్.

ఇదీ ప్రదక్షిణ. వివరించి చెప్పటానికి నాకు ఇంత టైం పట్టిందికాని,
మీరు ఇది రోజూ చేసుకోవటానికి రెండు నిముషాలు చాలు.

రోజూ ఈ సాధన చేస్తే, జాతకచక్రంలో గ్రహాలు ఎలావున్నా, ఆ రోజు మాత్రం కచ్చితంగా మీకు ఆ గ్రహాలు యొక్క అనుకూలత ఉంటుంది.

✡❀✡

నూతన ప్రపంచము యొక్క
5 లక్షణాలు

ఒకే శక్తి - సూర్యకిరణాల శక్తి
ఒకే ధర్మము - దేహములే దేవాలయాలు
ఒకే విశ్వము - ఎల్లలు లేని-యుద్ధాలు లేని ప్రపంచము
ఒకే భాష - ప్రేమ, మౌనము
ఒకే కరెన్సీ - ఒకే వినిమయ సాధనము

# స్వర్ణయుగము

నూతన యుగపు మాసపత్రిక

| | | |
|---|---|---|
| ఈశాన్యం<br>ఓం బుధాయ నమః<br>ఓం గణాధిపతయే నమః | తూర్పు<br>ఓం శుక్రాయ నమః<br>ఓం దేవాధిపతయే నమః | ఆగ్నేయం<br>ఓం చంద్రాయ నమః<br>ఓం తేజోధిపతయే నమః |
| ఉత్తరం<br>ఓం గురవే నమః<br>ఓం ధనాధిపతయే నమః | ఓం సూర్యాయ నమః | దక్షిణం<br>ఓం కుజాయనమః<br>ఓం ప్రేతాధిపతయే నమః |
| వాయువ్యం<br>ఓం కేతవే నమః<br>ఓం ప్రాణాధిపతయే నమః | పశ్చిమం<br>ఓం శనైశ్చరాయ నమః<br>ఓం జలాధిపతయే నమః | నైరుతి<br>ఓం రాహవే నమః<br>ఓం రక్షోధిపతయే నమః |

రూ. 20.00 అక్టోబరు 2012 82



## విషయ సూచిక


✧ శాంత స్థితితో జరిగే చమత్కారము 4

✧ నిత్యజీవితంలో గ్రహాల యొక్క ప్రభావము 10

✧ నిత్యజీవితంలో గ్రహాల యొక్క అనుగ్రహాన్ని అందజేసే స్థల ప్రదక్షిణ 26


⇨ పత్రిక చిరునామా ఈ దిగువన తెలియజేసిన విధముగా మారినది. చందాదారులు గమనించ మనవి.


| సంపుటి - 7 సంచిక - 10 | చందా పంపించవలసిన చిరునామా : |
|---|---|
| స్వర్ణయుగము మాసపత్రిక<br>సంవత్సర చందా : రూ. 240.00 | పి. సీతారాముడు,<br>8-2-6/9-1, ప్రశాంతి వీధి,<br>నర్సయ్య అగ్రహారం,<br>భీమవరం - 534 201,<br>పశ్చిమ గోదావరి జిల్లా.<br>ఫోన్ నెం. : 90106 47325 |
| ఆంధ్రా బ్యాంక్ ఆన్‌లైన్ ఎకౌంట్ నెం.<br>00461 00110 20050<br>IFRC Code : ANDB 0000046 | |

Printed and Published by P. Sita Ramudu and Printed at Sai Offset Printers, Bhimavarm and Published at 8-2-6/9-1, Narasaiah Agraharam, Bhimavaram, W.G. Dt., A.P.

Editor : P. Sita Ramudu







ఈ దిగువ పరిజనుల సౌజన్యముతో ఈ సంచిక వెలువడినది

| | |
|---|---|
| శ్రీ డి. చంద్రారావు | ముంబాయి |
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీమతి ఎమ్. సరళాకుమారి | విశాఖపట్నం |
| శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం |
| శ్రీమతి ఏ.వి. మీనాబాయి | విశాఖపట్నం |
| శ్రీమతి ఎల్. రాజ్యలక్ష్మి | ఒంగోలు |
| శ్రీ వి. శ్రీనివాసరాజు | హైదరాబాద్ |
| శ్రీ పి. వేణుగోపాలరావు | హైదరాబాద్ |
| శ్రీమతి ఎమ్.వి. సుబ్బులు | హైదరాబాద్ |
| శ్రీ జి. చెన్నకేశవరావు | ఉండవల్లి సెంటరు |

పై పరిజనులు అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్

# శాంత స్థితితో జరిగే చమత్కారము

మానవ శరీరము ఈ సంపూర్ణ విశ్వము యొక్క సంక్షిప్త రూపము అని మన యోగశాస్త్రాలు చెబుతున్నాయి.

❀ అందుచేత "పిండాండము" అని పిలువబడే మానవ శరీరానికి, "బ్రహ్మాండము" అని పిలువబడే సంపూర్ణ విశ్వానికి మధ్య సమన్వయం సాధించడమే మానవ శరీరధారి సాధించవలసిన ఏకైక లక్ష్యము అని మాస్టరుగారు (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు) చెబుతూవుంటారు.

ఈ విధంగా పిండాండ - బ్రహ్మాండ సమన్వయాన్ని సాధించిన వ్యక్తిలో "సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత" అనే మూడు విశేష లక్షణాలు పరిపూర్ణంగా వికశిస్తాయి అని మన భారతీయ ఆధ్యాత్మికత తెలియజేస్తోంది.

❀ ఈ మూడు లక్షణాలతో దైవానికి ప్రతిరూపంగా ఈ భూమి మీద భగవంతుని కార్యక్రమాలను కొనసాగించే వ్యక్తులనే మన శాస్త్రాలు "గురువు" అనే పేరుతో కీర్తిస్తున్నాయి.

సర్వజ్ఞత్వము - అటువంటి గురువుకి ఈ విశ్వంలో ఉన్న ప్రతీ కణము యొక్క భూత భవిష్యత్ వర్తమానాల గురించి పరిపూర్ణమైన జ్ఞానము ఉంటుంది.

సర్వవ్యాపకత్వము - అటువంటి గురువు యొక్క చేతనత్వము ఈ సమస్త విశ్వం మొత్తము వ్యాపించివుంటుంది. అందుచేత ఆయన సమస్త విశ్వంలో ఎక్కడైనా, ఎన్ని రూపాలలో అయినా ప్రత్యక్షం అవగలడు.

సర్వసమర్థత - అటువంటి గురువు ఈ సమస్త విశ్వంలో ఎటువంటి మార్పుని అయినా చేయగలడు.



అందుచేతనే మన భారతీయ ఆధ్యాత్మికత గురువుని బ్రహ్మగా (సర్వజ్ఞత్వం), విష్ణువుగా (సర్వవ్యాపకత్వం), మహేశ్వరునిగా (సర్వసమర్థత), అఖండ మండలాకారునిగా కీర్తిస్తోంది.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

యోగవిద్యలోకి ప్రవేశించిన సాధకుడు అనేక జన్మల యొక్క సాధనా కృషితో ఏదో ఒక జన్మలో ఈ పిండాండ - బ్రహ్మాండ సమన్వయాన్ని సాధించి గురువుగా పరిణతి చెందుతాడు.

ఈ మూడు లక్షణాలను చూపించిన వ్యక్తుల గురించి మన పురాతన గ్రంథాలలో మాత్రమే కాకుండా ఇటీవలి కాలంలో కూడా అనేక ఉదాహరణలు మనకు లభిస్తాయి.

సి.వి.వి. - మేడమ్ బ్లావెట్స్కీ,
లాహిరీ మహాశయ - యోగానంద,
శ్రీరామకృష్ణ పరమహంస - శారదామాత,
శ్రీరామశర్మ ఆచార్య - మాతా భగవతీ దేవి శర్మ,
శ్రీఅరవిందో - శ్రీమాత,
శిరిడీ సాయి - సత్యసాయి

మొదలైన అనేక మంది మహాత్ముల యొక్క జీవిత చరిత్రలలో వారి యొక్క సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థతలకు సంబంధించిన అనేక ఉదాహరణలు మనకు కనిపిస్తూవుంటాయి.

***అందుచేత యోగవిద్య అనేది ఎంతటి మహత్తరమైన విద్య అంటే,***

అది సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత అనే లక్షణాలతో నరుడిని నారాయణుడిగా తీర్చిదిద్దుతుంది.

మానవుడిని మాధవుడిగా పరిణతి చెందిస్తుంది.

విజ్ఞానం యొక్క ఫలాలు సమాజంలోని అట్టడుగు వ్యక్తులకు కూడా అందినప్పుడే అది నిజమైన శ్రేయాదాయకమైన విజ్ఞానం అనే మాటను మనం తరచుగా మన రాజకీయ నాయకుల ఉపన్యాసాలలో వింటూవుంటాం.

ఆధునిక విజ్ఞానం యొక్క అనేక ఫలాలు ఇప్పటికే సామాన్య ప్రజలకు కూడా చాలా వరకు అందుబాటులోకి వచ్చాయి.

టీవీలు, సెల్‌ఫోన్‌లు, రకరకాల రవాణా సౌకర్యాలు, విద్యుత్ పరికరాలు మొదలైన ఆధునిక ఆవిష్కరణల్ని ఈనాడు సామాన్య ప్రజానీకం కూడా ఉపయోగించుకోగలుగుతున్నాయి.

అందుచేత యోగవిద్య చాలా మహత్తరమైన విద్య అయితే, యోగ విద్య ద్వారా ఆవిర్భవించిన యోగవిజ్ఞానం సామాన్య మానవులకు కూడా అందుబాటులో ఉండి, వారి జీవితాలకు శ్రేయస్సును అందించేది అయివుండాలి.

వాస్తవానికి యోగవిజ్ఞానం ఈనాటి ఆధునిక విజ్ఞానం కంటే చాలా ఎక్కువగా జన జీవనంలోకి చొచ్చుకొనిపోయింది.

- ఆధునిక విజ్ఞానం యొక్క కోలాహలంలో గత రెండు, మూడు వందల సంవత్సరాలుగా యోగవిజ్ఞానం యొక్క ప్రాచుర్యం మరుగున పడిపోయింది కాని, ఆధునిక విజ్ఞానం ఆవిర్భావానికి పూర్వం యోగవిజ్ఞానం యొక్క వివిధ రూపాలను సామాన్య ప్రజానీకం తమ దైనందిన జీవితంలో అడుగడుగునా ఉపయోగించుకునేవారు.



సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం, సర్వసమర్థత మొదలైన విశేష లక్షణాలను ఆపాదించే యోగవిద్యను చాలా కొద్ది మంది విశిష్టమైన వ్యక్తులు మాత్రమే ఆశ్రయించి, తపోమయ జీవితాన్ని జీవిస్తారు.

కానీ సామాన్య ప్రజానీకం యొక్క మనస్సు ఈ తపోమయ జీవితం వైపు మొగ్గు చూపదు. వారి దైనందిన జీవితం సుఖశాంతులతో హాయిగా గడిచిపోవడాన్నే వారు ఇష్టపడతారు.

- జన సామాన్యం యొక్క జీవితాలను శాంతిమయము, సుఖమయము, సమృద్ధిమయము చేసే అనేక విజ్ఞానాలను యోగవిద్యా నిష్ణాతులు అయిన ఋషులు అభివృద్ధి చేశారు.
- జ్యోతిర్విజ్ఞానం, వాస్తు విజ్ఞానం, రంగుల విజ్ఞానం, ఆయుర్వేదం మొదలైన అనేక విజ్ఞానాలను ఋషులు సామాన్య జనజీవితంలో ఒక భాగంగా ఇమిడిపోయేలాగా చేశారు.

***అంతరిక్ష విజ్ఞానాన్ని వారు ఎంత సుంభతరం చేశారు అంటే,***

అంతరిక్షంలో కొన్ని ప్రత్యేక సందర్భాలలో విడుదలయ్యే శక్తిధారల్ని జనసామాన్యం యొక్క ఆరోగ్యాన్ని, ఉత్సాహాన్ని అభివృద్ధి చేసేందుకు వివిధ రకాల పండుగలు, వ్రతాలను ఏర్పాటు చేశారు.

***ఋషులు అందజేసిన యోగ విజ్ఞానాల యొక్క గొప్పదనం ఏమిటంటే,***

అవి సాధకులకు ఆధ్యాత్మిక పురోభివృద్ధిని అందజేస్తే, సామాన్య ప్రజలకు భౌతికమైన ప్రయోజనాలను కలిగిస్తూ, వారి జీవితాలను నెమ్మదిగా శాంతి వైపు నడిపించేవి.

- ఈ పరిపూర్ణమైన శాంతస్థితి నుండే సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత ఆవిర్భవిస్తాయి.

"బాలవాక్కు బ్రహ్మవాక్కు"అనే నానుడి మనకు తెలిసినదే. దానికి కారణం పిల్లలు చాలా వరకూ ఆ శాంతస్థితిలో ఉంటారు.

మన ఎల్.కె.జి., యూ.కె.జి. చదువులతో పిల్లల యొక్క శాంత స్థితిని మనం డిస్ట్రబ్ చేస్తున్నాం కాని, లేకపోతే ఇప్పటికీ భగవంతుడి యొక్క ఉత్సాహ భరితమైన శాంతస్థితి చిన్నపిల్లలు ఉన్నచోట ఉంటుంది.

నిరంతరమూ సమాజానికి ఉపయోగపడే ఏదో ఒక పని చేస్తూ, ప్రశాంత జీవనం గడిపే సామాన్య ప్రజల్లో కూడా ఈ సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం, సర్వ సమర్థత అనే లక్షణాలు చాలా తరచుగా పొడచూపుతూ ఉండేవి.

వెంకయ్యస్వామి, చివటం అమ్మ, బందరు మాల పిచ్చమ్మ మొదలైన అవధూతలు ఆ స్థాయికి ఎదగటానికి కారణం వారి యొక్క ప్రశాంత జీవనమే.

ఈ శాంత స్థితి యొక్క చమత్కారం మన జీవితాలలో కూడా అప్పుడప్పుడూ జరుగుతూ ఉంటుంది.

❀ జరగబోయే సంఘటన కొంచెం అస్పష్టంగా అయినా కొన్నిసార్లు మనకు స్ఫురిస్తూవుంటుంది. ఇది "సర్వజ్ఞత్వం" యొక్క సుదూర ప్రతిధ్వని.

-- మనం ఎవరికో ఫోన్ చేద్దామని అనుకుంటూవుంటాం. ఈలోగా వాళ్ళే మనకు ఫోన్ చేస్తారు. ఇది "సర్వవ్యాపకత్వం" యొక్క దూరపు చుట్టం.

-- చాలా అసాధ్యం అనుకునే పని ఏదో ఒక విధంగా నెరవేరితే బాగుండును అనుకుంటూవుంటాం. ఆ పని చాలా అనూహ్యంగా ఎవరి సహాయంతోనో నెరవేరిపోతుంది. ఇది "సర్వ సమర్థత" యొక్క మచ్చు తునక.

***మన జీవితాలలో ఈ శాంత స్థితి యొక్క చమత్కారానికి కారణం ఏమిటంటే,***

ఆ గురువు అఖండ మండలాకారుడు, సర్వవ్యాపి అయినప్పుడు, మనం కూడా ఆ గురువులోని భాగమే అవుతాం. మనలో కూడా ఆ గురు చేతనత్వం వ్యాపించే వుంటుంది.



❀ అందుచేత ఎప్పుడైతే మనం ఆ శాంత స్థితికి చేరుకుంటామో, మన శాంత స్థితి యొక్క స్థాయిని బట్టి మనకు ఆ గురు చేతనత్వంతో యోగము (కలయిక) ఏర్పడుతుంది. మన శాంత స్థితి స్వల్ప స్థాయిలో ఉంటే గురు చేతనత్వంతో స్వల్ప స్థాయిలో యోగము ఏర్పడుతుంది. అధిక స్థాయిలో ఉంటే ఆ యోగస్థితి కూడా అధిక స్థితిలో ఏర్పడుతుంది.

మహాత్ములు, అవధూతలలో ఈ స్థాయి పరిపూర్ణ స్థితిలో ఉంటుంది. అందుచేత వారి జీవితం మొత్తం చమత్కారమయంగా ఉంటుంది.

❀ అందుచేతనే ఏ ఒక్కటీ తెలిస్తే, అన్ని విద్యలూ తెలుస్తాయో, ఆ విద్య "యోగవిద్య" అని చెబుతారు.

అందుచేత ఋషులు ఏ యోగ విజ్ఞానాన్ని అందజేసినా, ఆ విజ్ఞానం ఒకవైపు వ్యక్తికి భౌతిక సుఖ సంపదలను అందజేస్తూ, ఇంకొక వైపు అతడిని పరిపూర్ణ శాంతస్థితికి చేరుకునేందుకు ప్రోద్బలాన్ని కలుగజేస్తుంది.

❀ ఈ పరిపూర్ణ శాంత స్థితిలోనే మనలో ఆ "పిండాండ బ్రహ్మాండ సమన్వయం" జరుగుతుంది.

అందుచేత యోగవిద్య ఆధారంగా ఋషులు అందజేసిన జ్యోతిర్విద్య, వాస్తు విజ్ఞానం, ఆయుర్వేదం మొదలైన రకరకాల విజ్ఞానాలను మన నిత్య జీవితంలో ఉపయోగించుకోగలిగితే,

మన జీవితాలు శాంతిమయం కావటమే కాకుండా, మానవ జీవితం యొక్క లక్ష్యం వైపు కూడా మన జీవనయానం చాలా వేగంగా జరుగుతుంది.

❀✳❀

# నిత్యజీవితంలో గ్రహాల యొక్క ప్రభావము

ఋషులు అందజేసిన విజ్ఞానాలలో జ్యోతిర్విజ్ఞానం అతి ప్రముఖమైనది.

మానవ జీవితంపై విశాల విశ్వంలోని నక్షత్రాలు, గ్రహాల యొక్క ప్రభావాన్ని అవగాహన చేసుకోవడమే కాకుండా, వాటి యొక్క స్పందనలకు అనుగుణ్యంగా మన జీవితాలను మలచుకోవడానికి వీలుగా "పంచాంగము" అనే పనిముట్టును ఋషులు మనకు అందజేశారు.

☆ తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము అనే ఐదు అంగములతో ఏర్పడినదే "పంచాంగము".

ఆధునిక విజ్ఞానం యొక్క హడావుడిలో అన్ని రకాల సనాతన విజ్ఞానాలూ మరుగున పడిపోయాయి కాని, కాలగణనలో రోజుల్ని గ్రహాల పేరుతో పిలవడం మాత్రం ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అమలు జరుగుతోంది.

ఆదివారం, సోమవారం అని మన తెలుగులో లేదా సన్ డే, మన్‌డే అని ఇంగ్లీషులో వారంలోని ఏడు రోజుల్ని ఇప్పటికీ మనం గ్రహాల పేరుతోనే పిలుస్తున్నాం. ఇటువంటి 52 వారాల్ని ఒక సంవత్సరంగా మనం పిలుస్తున్నాం.

☆ సనాతన యోగ విజ్ఞానాల గొప్పతనం ఏమిటంటే, ఆ పేరులోనే మొత్తం విజ్ఞానాన్ని వాళ్ళు చొప్పించేశారని మాస్టరుగారు చెబుతూవుంటారు.

-- ఆదివారం లేదా సన్ డే అంటే ఆ రోజు సూర్యుడు యొక్క ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

-- సోమవారం లేదా మన్ (మూన్) డే అంటే ఆ రోజు చంద్రుడి యొక్క ప్రభావం ఎక్కువగా ఉంటుంది.



ఈ విధంగా ఏ రోజు ఏ గ్రహం యొక్క ప్రభావం మన జీవితాల మీద ఎక్కువగా ఉంటుందో, ఆ పేరులోనే మనకు తెలిసిపోతుంది.

ఈనాటి ఆధునిక కాలంలో కూడా ఇటువంటి పిచ్చి నమ్మకాలా అంటూ, జ్యోతిర్విజ్ఞానాన్ని మూఢ నమ్మకాలుగా కొట్టిపారేసే వ్యక్తులకు ఈనాడు కొదవ లేదు. మానవ జీవితంలో గ్రహాల యొక్క ప్రభావం ఏ మాత్రమూ ఉండదని వారు వాదిస్తూవుంటారు.

వారి వాదనే కరెక్ట్ అయితే, ఆదివారం, సోమవారం అనే వాటితో సంబంధం లేకుండా ప్రపంచంలో జరిగే సంఘటనలు, మన జీవితంలో జరిగే సంఘటనలు ప్రతీ రోజూ ఒకే విధంగా జరగాలి.

కానీ ప్రపంచంలోను, మన జీవితంలోను జరిగే వివిధ సంఘటనలు అన్ని రోజులలోను ఒకే విధంగా జరగటం లేదు అని, వారంలోని ఏడు రోజులలో ఒకొక్క రోజు కొన్ని సంఘటనలకు అనుకూలంగా, కొన్ని సంఘటనలకు ప్రతికూలంగా ఉంటోంది అని ఆధునిక శాస్త్రవేత్తల పరిశోధనలో కూడా తేలింది.

లండన్‌లోని వెర్మంట్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు జరిపిన అధ్యయనం వివరాలు 27.8.09 న 'ఈనాడు' దినపత్రికలో వెలువడ్డాయి. వాటిని ఈ దిగువన ఒకసారి పరిశీలిద్దాం.

**(ప్రారంభము .........)**

వారంలో మీకు ఏ రోజు ఇష్టం? వెర్మంట్ విశ్వవిద్యాలయానికి చెందిన గణిత శాస్త్రవేత్తలు మాత్రం ప్రజలు ఎక్కువగా ఆదివారాన్ని ఇష్టపడుతున్నారని కనుక్కున్నారు. 24 లక్షల బ్లాగులపై అధ్యయనం జరిపిన తరువాత వారు ఈ విషయాన్ని గుర్తించారు.

ఇష్టం సంగతి సరే.. మరి అయిష్టం సంగతి?

దానికి సమాధానం బుధవారం అని చెబుతున్నారు పరిశోధకులు. ఆ రోజు చాలా మంది క్రొత్తగా ఏ పనీ మొదలు పెట్టటానికి ఆసక్తి చూపటం లేదట. కాకపోతే బాస్ దగ్గరికి వెళ్ళి వేతనం పెంచమని అడగటానికి మాత్రం అదే సరైన రోజని అభిప్రాయపడుతున్నారు.

ఈ అధ్యయనంలో తేలిన విషయాలు ఇలా ఉన్నాయి.

సోమవారం - షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టటానికి మంచిరోజు.

చెడు విషయానికి వస్తే వారంలో సంభవించే మరణాల్లో ఐదోవంతుకన్నా ఎక్కువ ఈ రోజే జరుగుతున్నాయి. ముఖ్యంగా గుండె పోటు మరణాలు సోమవారం జరగటం అత్యంత సాధారణ విషయం.

మంగళవారం - ఈ రోజు శృంగారం మంచిది కాదు.

బ్లాగుల్లో పేజీలను అప్‌డేట్ చేయటానికి మాత్రం చాలా మంచిరోజు.

బుధవారం - ఈ రోజు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి.

గురువారం - పొగత్రాగే అలవాటు మానటానికి గురువారాన్ని మించింది లేదు.

శుక్రవారం - ఎవరితోనైనా స్నేహాన్ని వదులుకోవటానికి మంచిరోజు ఇది.

కానీ, భూకంపాలు సంభవించే ప్రమాదం ఎక్కువ. ప్రపంచంలో ఇప్పటి వరకూ వచ్చిన అత్యంత ఘోరమైన భూకంపాల్లో సగం ఈ రోజే విరుచుకు పడ్డాయి.

శనివారం - ఈ రోజు పిల్లలు పుడితే గొప్ప వ్యక్తులు అయ్యే అవకాశం ఎక్కువ.

1900 నుంచి పనిచేసిన 20 మంది బ్రిటన్ ప్రధానమంత్రుల్లో ఆరుగురు ఈ రోజు జన్మించినవారే.

ఈ రోజు మద్యం త్రాగితే మంచి కిక్ ఉంటుందని కూడా చాలా మంది అభిప్రాయం.



ఆదివారం - ఎవరికైనా ఏదైనా చెప్పటానికి మంచిరోజు.


కానీ, వంట చేసుకోవటానికి మాత్రం కాదు.

(...... ముగింపు)

అమావాస్య, పూర్ణిమలకు సముద్రంలో ఆటు పోట్లు ఎక్కువగా ఉంటాయి. దీనికి కారణం చంద్రుడి యొక్క ఆకర్షణ శక్తి అని మన శాస్త్రవేత్తలు కూడా చెబుతున్నారు.

చంద్రుడు జలతత్వాన్ని కంట్రోల్ చేస్తాడు అని మన శాస్త్రాలు చెబుతున్నాయి. అందుచేత సముద్ర జలం మీదే కాకుండా అన్ని రకాల ద్రవపదార్థాల మీద చంద్రుడి యొక్క ప్రభావం ఉంటుంది. ఇది అమావాస్య, పౌర్ణిమలలో చాలా ఎక్కువగా ఉంటుంది.

చంద్ర గ్రహణం సమయంలో ఈ జలతత్వం మీద చంద్రుడి యొక్క ప్రభావం ఎంత అధికంగా ఉంటుంది అంటే, నీళ్ళ పళ్ళెంలో రోకలిని నిలబెడితే అది ఎటూ పడిపోకుండా స్థిరంగా నిలబడి ఉంటుంది.



10.12.2011 న ఏర్పడిన చంద్ర గ్రహణం సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు మండలంలోని వడ్లపట్ల గ్రామంలో నీళ్ళ పళ్లెంలో రోకలిని నిలబెట్టారు. గ్రహణం ఉన్నంత సేపు ఆ రోకలి నిలబడి ఉంది అని గ్రామానికి చెందిన రామిశెట్టి పెద పల్లయ్య తెలిపారు అని 'ఈనాడు' దినపత్రిక పేర్కొంటూ, ఈ ఫోటో ని కూడా పత్రికలో ప్రచురించారు.



ఈ ప్రక్క ఫొటోలో ఉన్న రోలులో రోకలి నిలబడిన ఉదంతాన్ని కూడా అదే రోజున (11.12.12) 'ఈనాడు' దిన పత్రిక ప్రచురించింది.

చంద్ర గ్రహణం సమయంలో గుంటూరు జిల్లా బాపట్లలోని చైతన్య గ్రామీణ బ్యాంకుకు ఎదురుగా ఉన్న వక్కలగడ్డ పార్వతి ఇంట్లో ఈ విధంగా రోలులో రోకలి నిలబడింది.

ఈ సంఘటన్ని దర్శించిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రామకృష్ణ మాట్లాడుతూ, "చంద్రగ్రహణం సమయంలో భూ అయస్కాంత వలయాల్లో మార్పు వస్తుంది. కానీ రోలు, రోకలి అయస్కాంత పదార్థాలు కాకపోయినా అవి నిలబడటం ఆశ్చర్యకరమే!" అని పేర్కొన్నారట.

భూమి మీద ఉన్న వివిధ పదార్థాల మీద, మానవ శరీరం, మనస్సుల మీద గ్రహాల యొక్క ప్రభావం గురించి ఈనాటి ఆధునిక శాస్త్రవేత్తలు చేస్తోన్న అధ్యయనం ఇంకా ప్రాథమిక స్థాయిలోనే ఉంది.

కానీ ఋషులు అందించిన జ్యోతిర్విజ్ఞానంలో ఈ జ్ఞానం చాలా పరిపూర్ణమైన స్థాయిలో ఉంది.

మన దైనందిన జీవితంలో ఈ గ్రహాల యొక్క ప్రభావాన్ని అర్థం చేసుకుని, ఆ గ్రహాల ప్రభావానికి అనుగుణ్యంగా మన నిత్య జీవితంలో మనం ఏ విధంగా వ్యవహరించాలో 12.9.99 న మాస్టరుగారు సప్తఋషి ఆశ్రమం, గుంటూరులో తెలియజేశారు.

ఈ వివరాలను ప్రక్క పేజీ నుండి అవగాహన చేసుకుందాం.



(ప్రారంభం .........)

శ్రీ రాబోయే రోజుల్లో ఉండేటటువంటి విద్య, యూనివర్సిటీ ఎడ్యుకేషన్, లేకపోతే వ్యక్తిగతమైన జీవిత విధానం ఎలా ఉంటుంది అనే దానికి అనుగుణ్యంగా మనం మారటానికి ప్రయత్నం చేస్తున్నాం.

***ఈ మారటానికి చేసే ప్రయత్నంలో మొట్టమొదట మనం నేర్చుకుంటున్నది ఏమిటంటే,***

❀ We should live according to natural laws.
ప్రాకృతిక నియమాలకి అనుసారంగా జీవించటం.

ఇదీ ఫస్ట్ మనం నేర్చుకునేది.

***ప్రస్తుతము ప్రకృతికి ఎంత దూరం వెళ్ళిపోయామో అన్నది దీన్ని బట్టి తెలుస్తోంది అంటే,***

ఈ తిథులు, వారాలు, నక్షత్రాలు, యోగాలు, కరణాలు పంచాంగంలో ప్రింట్ అవుతూనే ఉన్నాయి.

కానీ వాటిని మనం ఎక్కడా కూడా ఉపయోగించుకోవడం లేదు.

షేర్ మార్కెట్ డీటైల్స్ మాత్రం చాలా జాగ్రత్తగా రైజ్ అవుతోందా, ఫాల్ అవుతోందా అని మనం చదువుతాం. దాని ప్రకారము, అది మనకు ఏ విధంగా గైడెన్స్ ఇస్తోందో, ఆ విధంగానే మనం వాటిని ఎన్నుకుంటూ ఉంటాం.

అంతేకాకుండా, మన బాస్ మూడ్స్ చూసుకుంటూ ఉంటాం. బాస్ ఒక పర్టిక్యులర్ మూడ్‌లో మన పని చేయడు అని మనకు తెలుసనుకోండి,

ఆయనకి నచ్చని బంధువులు ఎవరో వాళ్ళింటికి వచ్చారనుకోండి, మన పని జరగదు. బాస్‌కి ఇష్టమైన బంధువులు ఎవరైనా వచ్చారనుకోండి, మన పని చాలా సులభంగా జరిగిపోతుంది.

ఎప్పుడు? ఆ బంధువుల్ని మనం పట్టుకుంటే.

శ్రీ అందుచేత బాహ్య పరిస్థితులు మన ఆలోచనా విధానం మీద కాని, మనం తీసుకునే నిర్ణయాల మీద కాని కచ్చితంగా ప్రభావం చూపిస్తాయి.

❋ అందుచేత ఆ బాహ్య పరిస్థితులకు అనుసారంగా జీవించటమన్నా, లేదా, ప్రాకృతిక నియమాలకు అనుసారంగా జీవించటమన్నా, రెండూ ఒకటే.

శ్రీ కానీ ప్రకృతి మన శరీరం మీద ఏ విధంగా ఫలితం చూపిస్తోంది అనేది అసలు మనం పూర్తిగా మర్చిపోయాం.

అది తెలుసుకోవటానికి మనకు కావలసినటువంటి 4 ముఖ్యమైన విషయాలు ఉన్నాయి.

① అకల్ట్ అనాటమీ

② వాస్తు

③ అస్ట్రాలజీ

④ హోమియోపతి

***వారానికి ఎన్ని రోజులు ఉన్నాయి?***

ఏడు రోజులు ఉన్నాయి. ఈ ఏడు రోజుల యొక్క ప్రభావము మన శరీరం మీద ఎలా ఉంటుంది అనేది కనుక ఆలోచిస్తే మొట్టమొదట మనం అర్థం చేసుకోవలసింది, సూర్యుడు యొక్క ఉపయోగం.

❋ సూర్యుడు జ్యోతిశ్శాస్త్రంలో "ఆత్మ"ని ఇండికేట్ చేస్తాడు.

-- అంటే ఏది ఉంటే మిగతావి అన్నీ ఉంటాయో, ఏది లేకపోతే మిగతావి ఏవీ ఉండవో, ఆ పరిస్థితులు ఆదివారం నాడు ఉంటాయి.

కానీ ప్రస్తుతం ఆదివారాన్ని మనం ఎలా ఉపయోగించుకుంటున్నాం?

శ్రీ ఎంత తల్లక్రిందులుగా జీవిస్తున్నామో మనం అర్థమైందా?



❋ అందుచేత ఆత్మజ్ఞానానికి సంబంధించిన విషయాలు ఆదివారం నాడు టేకప్ చేయాలి.

ఆత్మ ఏం చేసింది? ఈ సృష్టి అంతటికీ కారణం అది.

***అందుచేత ఆదివారంనాడు ఏ విషయాల గురించి చదవాలి మనం?***

అన్ని విషయాల గురించి. ఏది మీరు చదివినా ఆ రోజు కరెక్టే.
ఏది అధ్యయనం చేసినా ఆ రోజు కరెక్టే.
కానీ ఆ రోజు మాత్రం ఏం చేస్తున్నాం? ఏదీ అధ్యయనం చేయం.

శ్రీ ఆ రోజు పని చేసే దినం కాదు, ధ్యానం చేసేటటువంటి రోజు.

-- ఆత్మ ఎక్కడికీ కదలదు.

❋ అందుచేత ఆ రోజు "సమర్థ సద్గురు స్పర్శ" మీకు చాలా ఎక్కువగా లభిస్తుంది. అందులో ముఖ్యంగా సూర్యుడు యొక్క హోరా ఉన్నప్పుడు ఇంకా ఎక్కువ లభిస్తుంది.

***అందుచేత ఆదివారం యొక్క ఉపయోగములో ఆత్మ దేనికి సంకేతం?***

సంకల్పము - Determination.
సం - కల్పము = బాగుగా ఊహించగలగటము.

❋ "మంచి ఇల్లు కట్టుకోవాలి" అన్నంత వరకూ ఏం జరగదు.
ఉన్న స్థలములో ఇక్కడ, ఇక్కడ, ఇది కట్టుకుంటాను అన్నది సంకల్పము.

"అందరికీ మంచి జరగాలి!" అది సంకల్పం కాదు.
"ఫలానా వాడికి, ఫలానా మంచి జరగాలి!" అదీ సంకల్పము.

శ్రీ మన పూజలు, ధ్యానాలు ఇవంతా ఫలితం ఇవ్వకపోవటానికి కారణం ఏమిటంటే, సంకల్పం లేదు.

గాయత్రీ యజ్ఞాలలో మూడు సంకల్పాలు ఉన్నాయి.

- మొదటిది "వాతావరణ కాలుష్య నివారణార్థం". వాతావరణ కాలుష్య నివారణం యజ్ఞం ద్వారా ఎలా జరుగుతోందో మనకు తెలుసా?
- రెండవది, "సద్బుద్ధి ప్రవర్ధనార్థం". సద్బుద్ధి యొక్క ప్రవర్ధనం జరగాలి. ఎలా సద్బుద్ధి ప్రవర్ధనం అవుతుంది యజ్ఞం వల్ల? తెలియదు మనకి.
- ఇంకొకటి, "విశ్వ కళ్యాణార్థం".

**అందుచేత మన సంకల్పాలన్నీ ఎలా ఉన్నాయి?**

ఒక అసంభవమైనటువంటి సంకల్పాలు. అవి సంకల్పాలే. కానీ ఆ సంకల్పాలను ఎలా ఉపయోగించుకోవాలో తెలియని సంకల్పాలుగా ఉన్నాయి.

- సంకల్పం కరెక్ట్‌గా ఉంటే మిగతావన్నీ జరిగిపోతాయి.

**దాని కొరకు మనం ఏం చెప్తున్నాం?**

- ఒక సంకల్పము, ఒక శబ్దము, ఆ శబ్దము యొక్క ఉచ్చారణ నిరంతరం జరుగుతూ ఉంటే, ఆ శబ్దోచ్చారణ యొక్క ఫలితాలు తప్పని సరిగా లభిస్తాయి. దానినే మనం "జపం" అంటాం.
- అందుచేత జపం అనేది కూడా ఫలితాలు పొందటానికి చాలా అద్భుతమైనటువంటి ఒక మార్గము.

మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేకమక్షరమ్
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః (భ.గీ. 10-25)

నేను మహర్షులలో భృగుమహర్షిని, వాక్కులలో ఏకాక్షరమగు ప్రణవమును (ఓంకారమును), యజ్ఞములలో జపయజ్ఞమును, స్థిర పదార్థములలో హిమాలయ పర్వతమును అయివున్నాను.



- అందుచేత ఈ సంకల్పాన్ని మనం కరెక్ట్‌గా చేసుకోలేకపోతే, జపాన్ని కరెక్ట్‌గా చేసుకోండి.
- జపం చేసుకోవటం అన్నా, సంకల్పాన్ని ప్రోది చేసుకోవటం అన్నా ఒకటే.
- సంకల్పాన్ని ప్రోది చేసుకోవటం అన్నా, లక్ష్యాన్ని నిరంతరము గుర్తు చేసుకోవటం అన్నా ఒకటే.
- అందుచేత జపము, జపము నుంచి సంకల్పము, సంకల్పము నుంచి లక్ష్యము నిరంతరం గుర్తుంచుకొనుట.

ఇది సన్ డేస్ చాలా బాగా పని చేస్తుంది.

సన్ డే తర్వాత మన్ డే. చంద్రుడు.

- చంద్రుడు మనస్సుకి సంకేతం.

**మనస్సు యొక్క లక్షణం ఏమిటి?**

సంకల్ప వికల్పాలు వస్తూవుంటాయి. అది ఏమీ నిర్ణయించుకోదు. నో డెసిషన్! ఆలోచనలు వస్తూవుంటాయి, వెళుతూవుంటాయి.

- అందుచేత సోమవారం ఏవిధమైన నిర్ణయాలు పెద్దగా తీసుకోము.

మరి ఆ రోజు ఏం చెయ్యాలి?

**మనస్సు యొక్క లక్షణం ఏమిటి?**

జలతత్వము, ఎప్పుడూ క్రింద వైపుకి ఫ్లో అవుతుంది.
చంద్రుడు జలతత్వాన్ని కంట్రోల్ చేసేటటువంటి ఉపగ్రహము.

**జలతత్వము యొక్క లక్షణము ఏమిటి?**

ప్రవహింపజేస్తుంది.

**అందుచేత ఏం చెయ్యాలి ఆ రోజ మనం?**

* ఇతరులకి మనం సహాయపడే కార్యక్రమాలను ఆ రోజు చేసుకుంటే, అవి చాలా బాగా జరుగుతాయి. అందుచేత Helping nature.

* హెల్పింగ్ నేచర్‌తో పాటు జలతత్వానికి ఇంకొక లక్షణం ఉంది,

-- విత్తనాన్ని మొలకెత్తిస్తుంది, సంస్కారాలను మొలకెత్తిస్తుంది.

**అందుచేత సోమవారం మీరు ఏం చెయ్యగలగాలి?**

మీ కుటుంబంలో ఉన్న సభ్యులలో కొన్ని మంచి సంస్కారాలు ఉంటాయి. మొండివాళ్ళు ఉన్నారనుకోండి, వాడు మొండివాడు అని ఆ మొండితనాన్ని విరక్కొట్టటానికి ప్రయత్నించకుండా ఆ మొండితనాన్ని ప్రోది చేయవచ్చు.

* ఈ మంచి పని కచ్చితంగా చేసి తీరాలి అనే ఆలోచన మొండివాడికి వచ్చిందనుకోండి, ఆ మొండితనమే అద్భుతమైన బ్లెస్సింగ్‌గా మారుతుంది.

"వీడు మొండివాడు, వినటం లేదు!"
ఎవరి మాట వినటంలేదు? నీ మాట వినటం లేదు.

నువ్వేమంటావ్, వాడి భవిష్యత్తును తీర్చిదిద్దుతానంటావ్.

శ్రీ వాడు రేపు ఏమౌతాడో నీకు తెలుసా? వాడి భవిష్యత్తును తీర్చిదిద్దగలవని నువ్వు ఎలాగ ధైర్యంగా చెప్పగలుగుతున్నావ్?

మొండితనం అనేటటువంటిది ఒక బంగారంలాంటి లక్షణం.
దాన్ని నువ్వు ఎలా ఉపయోగించుకుంటావ్ అని?

* బంగారం మట్టితో కలిసిపోయివుంటే, అలా కలిసిపోయి ఉంటుంది.

-- కానీ దాన్ని బయటికి తీసి, సంస్కరించి, దానికి కావలసినటువంటి డైరెక్షన్ ఇవ్వటమే "సంస్కారాలను ప్రోది చెందించటం" అంటే.



* అందుచేత మండే నాడు మీరు టేకప్ చేసే పనులలో ఇతరుల్లో ఉన్న మంచి సంస్కారాలను మనం ఎలా ప్రోది చేయాలి అనేది నేర్చుకోవాలి.

* అంటే ముందు ఇతరులలో ఉన్న మంచితనాన్ని గుర్తించాలి తప్ప, అది మొండితనం అనుకోకూడదు.

"వాళ్ళు నేను చెప్తూవుంటే వినటం లేదు! ఎప్పుడూ ఇలాగే చేస్తారు!"

శ్రీ వాళ్ళు ఎప్పుడూ ఇలాగే చేస్తారని తెలిస్తే మీకు చాలా మంచిది.

చాలా మంచి లక్షణం అది. కానీ ఎప్పుడు మంచి లక్షణంగా మారుతుందది? ఉపయోగించుకోగలిగినప్పుడు.

దాన్ని మెల్లి మెల్లిగా మీరు డెవలప్ చేసుకోవాలి.

నెక్స్‌ట్, మంగళవారం, Tuesday. కుజుడు.

కుజుడి పేరుతోనే మనం గాభరా పడతాంకదా!
బాగా యుద్ధం చేసుకోవచ్చు ఆ రోజు. ఫైటింగ్.

✤ కానీ ఆ రోజుకి ఉన్న పేరులో ఏముంది అక్కడ? అన్నీ ఆస్పిషియస్ వర్క్స్, మంగళకరమైన పనులన్నీ కూడా ఆ రోజు మనం చేసుకోవచ్చు.

-- అది పేరులోనే ఉంది. కానీ మనలో చాలా మందికి అది తెలీదు.

ఆ రోజు చాలా పనులు చేయం. ఎందుచేత అంటే, ఈ ఫైటింగ్ యాస్పెక్ట్ గుర్తొస్తుంది మనకి. ఈ మంగళకరము అనేది ఇంకొక యాస్పెక్ట్.

ఇవంతా ఎందుకు చెప్తున్నాను నేను? శ్రీమహావిష్ణోరాజ్ఞయా అని అంటూ ఫలానా ఈ రోజున అని మీరు సంకల్పంలో చదువుతారు.

✤ అందుచేత ఆ రోజున ఏది చేయాలో, ఏది చేయకూడదో మీకు తెలియాలి.

శ్రీ మిగతావి చేయకూడదు అనేం లేదు.

ఆ రోజుకు సంబంధించినవి ఇంకా ఎక్కువ ఉపయోగపడతాయి మీకు.

**కుజుడు దేనికి ఉపయోగపడతాడు?**

కుజుడు అస్ట్రలాజికల్‌గా మేషరాశి, వృశ్చికరాశి ఈ రెండిటికి అధిపతి.

మేషరాశి అంటే శిరస్సు. సహస్రారం.

వృశ్చికరాశి అంటే ప్రైవేట్ పార్ట్స్, అంగాలు, అవంతా.

దీన్ని బట్టి చెప్పండి.

**నేను ఎందుకు చెప్పటం లేదు అంటే,**

మీరు ఆ లింకు పట్టుకోగలిగితే, ఆ ఆలోచించే విధానం పట్టుకో గలిగితే, ఆ తరవాత పేజీలకి పేజీలు వ్రాసుకోగలుగుతారు. ఇప్పుడు సూర్యుడు, చంద్రుడు గురించి ఎలా చెప్పానో, అదే రకంగా దీని గురించి చెప్తాం.

కుజుడ్ని భూమి పుత్రుడు అని, అంగారకుడు అని కూడా అంటాం.

* ఆ పేర్లలోనే మన వాళ్ళు మొత్తము విషయం చెప్పారు.

గురుదేవులు మనకు ఇచ్చిన సాధనల్లో రాత్రి నిద్రపోయేటప్పుడు చేసుకునే ఒక స్పెషల్ కార్యక్రమం ఉంది. తత్వబోధ.

ఆత్మబోధ ప్రొద్దున్న చేసుకుంటాం.

**తత్వబోధలో ముఖ్యంగా మీరు తీసుకోవలసిన నిర్ణయాలు ఏమిటి?**

* ప్రాయశ్చిత్త విధానం. "చేసిన తప్పులు మరి చేయను!" అనే డిటెర్మినేషను. అది మనలో మిస్సింగు. ఈ రిపెంటెన్స్ తత్వబోధలో చేసుకుంటాం.
* కాని కుజహోరలో కనుక మీరు ప్రాయశ్చిత్త విధానాన్ని అవలంభిస్తే, అది. పూర్తి ఫలితాలు ఇస్తుంది.



'ప్రాయశ్చిత్త విధానము!' ఆ మాటను చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి, There is a method for doing repentance.

* ప్రాయశ్చిత్త విధానంలో ముఖ్యంగా ఇదివరకటి తప్పుల్ని సవరించాలి.

**గురుదేవులు మనకి ఇచ్చిన చాంద్రాయణ వ్రతంలో ఉన్న స్పెషల్ పాయింట్ ఏమిటంటే,**

బట్టకు రంగు వేయాలి అంటే ముందు బట్టని ఉతకాలి. మట్టి ఉంటే లాభంలేదు. పాత గుడ్డే కావచ్చు, కానీ అది చాలా నీట్‌గా, క్లీన్‌గా తయారైతే, ఆ బట్టని మీరు ఏ రంగులో ముంచినా, దానికి ఆ రంగు అంటుకుంటుంది.

**ఇప్పుడు మనకి ఈ రంగులు ఎందుకు అంటుకోవటం లేదంటే,**

ఉన్న రంగు మీద పూసుకుంటున్నాం ఈ రంగులు.

ఈ ఆత్మతత్వం గురించి కాని, ఈ ఆత్మజ్ఞానం గురించి కాని మనకి ఆల్‌రెడీ అవగాహన ఉంది. కానీ, నానా రకాల చెత్తా చెదారం అంతా మన మీద ఉన్నాయి. వాటిని వదలుగొట్టుకునే విధి అంగారకుడు యొక్క హోరాలో, అంగారకుడు యొక్క గ్రహంలో ఉంటుంది.

* అందుకే కుజుడు సర్జరీకి కూడా చాలా ఇంపార్టెంట్.

అందుకే జ్యోతిశ్శాస్త్రంలో ఎక్కడ ఎక్కడ ఈయన కనిపిస్తే, అక్కడక్కడ సర్జరీ అవసరం అవుతుంది అని చెప్తాం, విత్ అదర్స్. వాడొక్కడే కాదు, ప్రక్కన ఇంకొకడు కూడా ఉండాలి.

**అంచేత ఒక సర్జరీ చేశాం, శస్త్ర చికిత్స చేశాం అంటే ఏం చేశాం?**

ఏది అక్కర లేదో దాన్ని తీసేశాం.

తీసేశాక దాన్ని మళ్ళా అంటించుకుంటామా? ప్రాయశ్చిత్త విధానం.

* ప్రాయశ్చిత్త విధానం యొక్క అతి క్రూడ్, భౌతికమైన స్వరూపం సర్జరీ.

❋ శాస్త్రచికిత్స "యజ్ఞ విద్య".

**శస్త్ర చికిత్స కాకుండా ప్రాయశ్చిత్త విధానంలో మనం ఏం చేశాం?**

❋ శాస్త్రములు ఎలాగ ప్రాయశ్చిత్తం చేసుకోమన్నాయో, ఆ విధమైనటువంటి ప్రాయశ్చిత్తం చేసుకుంటాం మనం.

కానీ ఈ ప్రాయశ్చిత్త విధానంలో మీకు ఒక గైడింగ్ ప్రిన్సిపుల్ ఉంది.

చేసిన తప్పు మనం ఎక్కడ చేశాం? ప్రకృతిలో చేశాం.

❋ అందుచేత ప్రకృతిలో, మనము జీవించి ఉన్నటువంటి సొసైటీలో ఆ తప్పుకు కావలసి సవరణ మీరు చేసేస్తే చాలు.

ఒక బ్యాంక్‌లో డబ్బు తీసుకుని, ప్రపంచంలో ఏ బ్యాంక్‌లో కట్టినా మళ్ళా అది అక్కడికి డైవర్ట్ అయిపోతుంది.

* అందుచేత ఎవడికి నువ్వు తప్పుచేశావో, నీ ద్వారా ఎవరెవరు మనస్సుల్లో బాధపడ్డారో, వాళ్ళందరికీ కూడా రాత్రి పడుకునేటప్పుడు మనం చేసే ప్రాయశ్చిత్త విధానంలో రీపేమెంట్ చెయ్యాలి.

శ్రీ "నేను ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నాను, ఈ తప్పు మరి చేయను!" అంటే, అది రీపేమెంట్ అవదు. ఆ రీపేమెంట్ ఎవరో ఒకరికి మీరు చేయాలి.

ఇంక ఇవాళ్టికి అక్కడకి ఆపుతాను.

**అందుచేత ఏమేం చెప్పుకున్నాం ఇక్కడ?**

✧ సన్‌డే - సంకల్పము. సంకల్పము అంటే జపము. జపము అంటే లక్ష్యాన్ని మనకు చెప్పే వాక్కులను మనం రిపీట్ చేసుకోవటం.

✧ సోమవారం - మనస్సు. చంద్రుడు.
ఇతరులకి మనం హెల్ప్ చేయగలిగే పనులు.



✧ రాక్షసులకైనా, దేవతలకైనా ఒక వ్యక్తి కచ్చితంగా హెల్ప్ చేస్తాడు. శివుడు!

శివుడికి వీళ్ళకే హెల్ప్ చెయ్యాలి, వాళ్ళకే చెయ్యాలి అనేం లేదు. ఆయనకి ఎవడు పూజ చేస్తే వాడికి హెల్ప్ చేసేస్తాడు.

అందుచేత సోమవారం శివుడు యొక్క రోజు అయింది.

శ్రీ అందుచేత మీకు ఆ ఫండమెంటల్ బేసిక్ ఒక్కటి తెలుస్తే చాలు.

✧ మంగళవారము కుజుడు, భూమి పుత్రుడు. అందుచేత భూమి లోపల ఉన్న మెటల్స్ అన్నీ కూడా కుజుడు యొక్క డొమైన్‌లోనే వస్తాయి.

-- ఇంకా? ప్రాయశ్చిత్త విధానము. సంస్కరింపబడటం చాలా మంచిదికదా! అందుచేత ఆ రోజు "మంగళవారం" అయింది.

**(...... ముగింపు)**

అస్ట్రాలజీ ప్రకారం సూర్యుడు రాజు, చంద్రుడు మంత్రి, కుజుడు సేనాధిపతి.

బుధుడు - ట్రెజరర్, కోశాధిపతి

గురువు - టీచరు, పురోహితుడు, ఎడ్యుకేటరు

శుక్రుడు - నిద్ర, లగ్జరీ. లగ్జరీ అంటే ఇష్టపడి చేసే పనులు.

శని - న్యాయాధిపతి. డిసిప్లిన్.

ఆది, సోమ, మంగళవారాలు గురించి పైన మాస్టరుగారు తెలియజేసిన విధంగా, బుధ, గురు, శుక్ర, శనివారాలు యొక్క అనుకూలతలను కూడా అవగాహన చేసుకుని, వాటికి అనుగుణ్యమైన పనుల్ని ఆ రోజు మనం చేపడితే,

ఆ విశాల బ్రహ్మాండంతో మనకు సమన్వయం ఏర్పడి, మన జీవితాలు శాంతిమయము, సుఖమయము, సమృద్ధిమయము అవుతాయి.

# నిత్య జీవితంలో గ్రహాల యొక్క అనుగ్రహాన్ని అందజేసే

# స్థల ప్రదక్షిణ

1997 జనవరిలో జరిగిన "పిండాండ బ్రహ్మాండ సమన్వయం" సాధనా శిబిరంలో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు అందజేసిన సాధనా విధానము

✡ యోగవిద్య అంటేనే పిండాండ - బ్రహ్మాండ సమన్వయం.

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్
వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్. (భ.గీ. 4-1)

నాశరహితమగు ఈ నిష్కామ కర్మయోగమును (తద్వారా పొందబడు జ్ఞాన నిష్ఠను) పూర్వము నేను సూర్యునకు జెప్పితిని. సూర్యుడు వైవస్వత మనువునకు ఉపదేశించెను. మనువు ఇక్ష్వాకునకు బోధించెను.

ఈ యోగవిద్యను మొట్టమొదట నేను సూర్యుడికి చెప్పాను అంటాడు.

✡ యోగము అంటే సూర్యోపాసనే. సూర్యుడు దగ్గర నుంచి దిగొస్తుంది. యోగవిద్య ఇంకొక చోటు నుంచి రాదు.

ఆ యోగాన్ని వదిలేసి మనం తెప్పుదారిన వెళ్ళిపోతున్నాం, ఏదేదో యోగానికి వెళ్ళిపోతున్నాం. బేసిస్, ఫండమెంటల్స్‌ని వదిలేసి మీరు ఎక్కడికో వెళ్ళిపోతే ఫలితాలు ఎలా వస్తాయి? దాన్ని సవరించుకోవాలి మనం.

✡ కాని ఆ సూర్యుడి యొక్క జ్ఞానాన్ని, ఆ సూర్యుడు నుంచి వచ్చేటటువంటి యోగాన్ని డైరెక్టుగా పట్టుకునే సామర్థ్యము మనకు ఇంకా రాలేదు.

దివి సూర్య సహస్రస్య. విశ్వరూప దర్శనాన్ని నాకొక్కసారి చూపించమని



అర్జునుడు అడుగుతాడు. చూపించమని అడగడు, నాకు చూసే అర్హత ఉంది అని నువ్వు అనుకుంటే చూపించు అంటాడు.

దివిసూర్య సహస్రస్య, ఒకేసారి వెయ్యి సూర్యులు ఉదయిస్తే ఎంత కాంతి ఉంటుందో, అంత కాంతి కన్పించిందట.

✡ అందుచేత డైరెక్ట్‌గా మీరు సూర్యయోగంలోకి వెళ్ళలేరు.

***మరి ఎలా ప్రవేశించాలి?***

సూర్యుడి నుంచి శక్తిని గ్రహించే నవ గ్రహాలు ద్వారా ప్రవేశించాలి.

✡ మన శరీరంలో తొమ్మిది రంధ్రాలు ఉన్నాయి, 9 గ్రహాలు.

-- సూర్యుడి నుంచి వచ్చే 9 కిరణాలను, టెక్నికల్‌గా ఏడు కిరణాలే వస్తాయి.

-- ఆ ఏడు కిరణాలే ఏడు గ్రహాలు, ఏడు వారాలు.

✡ కాని ఈ 7 వారాలను ఇంకొక రెండింటితో మీరు కలుపుకోవాలి. అవి కుండలినీ శక్తికి ప్రతీక అయిన రాహువు, కేతువు. మొత్తం 9 గ్రహాలు.

✡ ఈ నవ గ్రహాలు మన యోగవిద్యలో దిశలను తెలియజేస్తాయి.

ఇప్పుడు మనం దిశలను, గ్రహాలను మర్చిపోయాం.

తూర్పు అంటే ఏదో అతి కష్టం మీద మనకి తెలుస్తుంది తప్ప. మిగతా దిశలు ఎక్కడున్నాయి అంటే మీలో కూడా చాలామందికి తెలీదనే అనుకుంటాను.

కాని అలా అనటంలో మీ మీద నిందారోపణ చేయటం కాదు. మన ఎడ్యుకేషన్ సిస్టమ్ అంత అందంగా ఉంది.

శ్రీ దిశారహిత జీవితం దిశారహితంగానే ఉంటుంది.

దిక్కు తోచకుండానే ఉన్నాం మనం.

✡ ఈ యోగవిద్యలో మొదటిపాఠంలో ఆ దిక్కుల గురించి తెలుసుకొంటూ, నవగ్రహాలు ద్వారా ఏ యే శక్తుల్ని మన శరీరంలోకి తీసుకొంటున్నామో తెలుసుకొందాం.

✡ ఇప్పుడు మనకి ఆ నవగ్రహాల శక్తి ద్వారానే ఈ శరీరం ఉన్నది. ఆ దిశల ద్వారానే అంతా మనం చేస్తున్నాం.

కాని ఏ దిశ నుంచి, ఏ గ్రహం నుంచి మన శరీరంలోకి ఏ శక్తి వెళుతోందో తెలీదు కనుక వాటి గురించి ఇప్పుడు తెలుసుకొందాం.

✧ నిద్రలేవగానే మూడు సార్లు ఓంకారము,
అనుగ్రహ మాలామంత్రాన్ని ఒకసారి మనం ఉచ్చారణ చేస్తాం.

✧ ఆ తరవాత నవగ్రహ దిక్పాలకుల ప్రార్థన చేస్తాం.

***ఈ నవ గ్రహ ప్రార్థన చేయటంలో మన ఉద్దేశ్యం ఏమిటి?***

✡ యోగవిద్య ద్వారా సూర్యుడ్ని ఆహ్వానించుకోవటం.
సూర్యుడితో సంబంధం స్థాపించుకోవటం.

✡ జ్యోతిశ్శాస్త్రములో సూర్యుడు ఆత్మకు ప్రతీక.
సూర్యగ్రహము వల్ల మానవ శరీరంలో అనాహత చక్రం ఏర్పడుతుంది.

✧ చేతులు పైకెత్తి సూర్యుణ్ణి మన హృదయంలోకి దింపుకుందాం.
సూర్యుడు ఎప్పుడైతే మన హృదయంలోకి దిగుతాడో,
జీవితంలో దిక్కులు ఏర్పడతాయి.

ఓం సూర్యాయ నమః

హృదయంలోకి సూర్యుడ్ని ఆవాహన చేసుకున్నాక గదిలో మనం ఈశాన్యం వైపుకి వెళతాం.



✧ ఈ ప్రదక్షిణ ఈశాన్యం నుంచి మొదలెడతాం.
మీ ఇంట్లో మీ పడగ్గదిలో కూడ మీరు ఇదే కార్యక్రమం చేసుకోండి.

**ఈశాన్యము**

✡ ఈశాన్యానికి బుధగ్రహం అధిపతిగా ఉంటాడు.

-- బుధగ్రహము సూర్యకిరణాలలోని 4 వ కిరణం అయిన విశ్వకర్మా కిరణాలతో ఏర్పడుతుంది. ఈ గ్రహం నుంచి బహిర్గతమయ్యే కిరణాలు ఆకుపచ్చ రంగులో ఉంటాయి.

-- బుధగ్రహం వల్ల మణిపూరక చక్రం ఏర్పడుతుంది.

-- ఈ బుధగ్రహము యొక్క కిరణాలు మన శరీరంలో ఉన్న ఏడు గణాలకు అధిపతి. అందుకే గణాధిపతి అంటాం.

ఆయుర్వేదం ప్రకారం మన శరీరంలో ఏడు గణాలు ఉన్నాయి.

✡ మన శరీరంలో ఉన్నటువంటి ఏడు గణాలకు అధిపతి కనుక, ఈ ఏడు గణాలు సవ్యంగా ఉంటే ఏ విఘ్నము రాదు మీకు.

-- అందువల్ల గణాధిపతిని విఘ్ననాయకుడు అంటాం.

అందుచేత ఈశాన్యం వైపు తిరిగి మనము,

ఓం బుధాయ నమః ఓం గణాధిపతయే నమః

✧ ప్రదక్షిణ గదిలో అక్కడ్నుంచి మెల్లిగా తూర్పువైపుకు నడవండి.

ఇక్కడ మీ జీవితంలో ఏం జరుగుతోందో అర్థం చేసుకోండి. మీ జీవితానికి ఉపయోగపడే సాధన నేర్చుకుంటున్నాం మనం.

ఈశాన్య దిశలో బుద్ధి.

**గాయత్రీ మంత్రం ఏమిటి?**

ధియోయోనః ప్రచోదయాత్, బుద్ధిని ప్రచోదన చేసే మంత్రము.

బుద్ధి, ధీశక్తి కోసం బుధుణ్ణి ప్రార్థన చేశాం.

✡ అందుచేత వాస్తులో ఈశాన్యం ఎంత పెరిగితే అంత మంచిది అంటాం. ఎంత బుద్ధి ఉంటే అంత మంచిదికదా!

ॐ అంచేత మీరు ఈ సాధనలు చేస్తూ ఉంటే ఋషులు ఏర్పాటు చేసిన నియమాలలోని శాస్త్రీయత కూడా మీకు అర్థమవుతుంది.

**తూర్పు**

✡ తూర్పుదిశకు శుక్రగ్రహం అధిపతిగా ఉంటాడు.

-- ఈ శుక్రగ్రహం సూర్యకిరణాలలోని విశ్వవ్యచ కిరణాలతో ఏర్పడుతుంది.

-- శుక్రగ్రహం నుంచి బహిర్గతమయ్యే కిరణాలు నీలి రంగులో ఉంటాయి.

-- శుక్రగ్రహం వల్ల విశుద్ధి చక్రం ఏర్పడుతుంది.

ఓం శుక్రాయనమః

✡ శుక్రుడు అంటే బీజము. ఈ బీజము ఎంత ఎక్కువ స్థలం ఉంటే అంత బాగా అభివృద్ధి చెందుతుంది.

-- తల్లి గర్భంలో ఉన్న బీజానికి కూడా ఎంత విశాలంగా జాగా ఉంటే, అంత బాగా పెరుగుతుంది.

✡ కనుక వాస్తులో తూర్పు ఎంత ఖాళీగా ఉంటే అంత మంచిదని చెప్తాం

✡ గ్రోయింగ్, గ్రోత్ ఈ తూర్పు దిశ ద్వారా, శుక్రగ్రహం ద్వారా కంట్రోలు అవుతుంది.



కానీ ఈ గ్రోత్ మన చేతిలో లేదు. విత్తనం బట్టే అది అభివృద్ధి చెందుతుంది తప్ప మన ఇష్టానుసారము అభివృద్ధి చెందదు.

✡ దేవతలు ఎలాంటి బీజాన్ని వృద్ధి చెందిస్తారో అలాంటి బీజము వృద్ధి చెందుతుంది కనుక, ఓం దేశాధిపతయే నమః

ఇప్పుడు రెండూ కలిపి చెబుదాం.

ఓం శుక్రాయ నమః ఓం దేశాధిపతయే నమః

✧ అక్కడ్నుంచి బయలుదేరి ఆగ్నేయానికి రండి.

**ఆగ్నేయము**

✡ ఆగ్నేయదిశకు చంద్రగ్రహం అధిపతిగా ఉంటాడు.

-- ఈ చంద్రగ్రహం సూర్యకిరణాలలోని సుషుమ్నా, సురాదన కిరణాలతో ఏర్పడుతుంది. కాషాయ రంగు కిరణాలు.

-- చంద్రగ్రహం వల్ల స్వాధిష్ఠాన చక్రం ఏర్పడుతుంది.

ఈ దిక్కు చాలా ముఖ్యమైనటువంటి దిక్కు. శిరిడీ సాయి యొక్క ధుని కానివ్వండి, గురుదేవులు ప్రజ్వలింపజేసినటువంటి అగ్ని కానివ్వండి, ఆగ్నేయ దిశ, అగ్ని యొక్క దిశ.

✡ వేదములో, ఋగ్వేదంలో మొట్టమొదట ఉండేటటువంటి సూక్తము, వేదము యొక్క ఆదిసూక్తము, అగ్నిసూక్తము.

✡ ఈ దిశకి అధిపతి చంద్రుడు, అంటే మన మనస్సు.

**ఈనాడు మన మనస్సు ఎలా ఉంది?**

డబ్బుకి బానిసయిపోయింది, కోరికలకు బానిసయిపోయింది.

*కాని అగ్ని అంటే వేదాలలో ఉన్నటువంటి అర్థమేమిటంటే,*

అగ్రేనయతి ఇతి అగ్నిః ముందు నించొని మనల్ని నడిపించేది.

మనల్ని ప్రస్తుతం నడిపించేవి ఏమిటి? కోరికలు.

*కాని వేదాలు ఏం కోరుకుంటున్నాయి అంటే,*

శ్రీ కోరికలకు మీరు బానిసలు కాకండి. ఆదర్శానికి బానిసలు కండి.

-- ఆదర్శము మీ ముందు ఉండి, ఆ ఆదర్శం ఏ పథంలో అయితే మిమ్మల్ని నడిపిస్తోందో, ఆ పథంలో మీరు నడవండి.

✡ నిజమైనటువంటి అగ్ని ఆదర్శము.

*కాని ఈ మూడు దిశలకు నేను ఎందుకు ఇంపార్టెన్స్ ఇస్తున్నాను అంటే,*

ఈ వాస్తుకాని, ఋషులు చెప్పినటువంటి ప్రతీది కూడ అద్భుతమైనటువంటి విజ్ఞానం మీద ఆధారపడి ఉంది.

ఆ విజ్ఞానాన్ని కనుక మళ్ళీ మనం తిరిగి మన జీవితాల్లో తెచ్చుకుంటే అద్భుతమైనటువంటి ఫలితాలు వస్తాయి కనుక ఆగ్నేయ దిశలో తేజస్సును ఇచ్చేటటువంటి చంద్రుడికి నమస్కారం చేస్తూ,

ఓం చంద్రాయ నమః ఓం తేజోధిపతయే నమః

✧ దక్షిణానికి రండి.

## దక్షిణము

✡ దక్షిణ దిశకు కుజగ్రహం అధిపతిగా ఉంటాడు.

-- ఈ కుజగ్రహం సూర్యుని యొక్క మూడవ కిరణం అయిన ఉదన్వసు కిరణంతో ఏర్పడుతుంది. ఎరుపు రంగు కిరణాలు.

-- కుజగ్రహం వల్ల సహస్రార చక్రం ఏర్పడుతుంది.



ఇక్కడ మన జీవితాన్ని ఒక ప్రదక్షిణ ద్వారా కలుపుకుంటున్నాం.

నిద్రలేచాం, ఏం చేస్తున్నాం? ఇలాగ చుట్టూ తిరుగుతున్నాం.

అంటే మనం ఒక కంచె వేసుకుంటున్నాం.

*ఏమని వేసుకున్నాం?*

బుద్ధిని ఉపయోగిస్తాను,
బుద్ధి ద్వారా సక్రమమైనటువంటి బీజాన్ని నాటుకుంటాను.
ఆ బీజాలు ఆదర్శోచితమైనటువంటివిగా ఉండాలి.

నిజమే! బుద్ధి ఉంది, సక్రమమైన బీజము అంటే ఒక ఆలోచన వేశాను.
ఆదర్శం ఉంది.
కానీ పనిముట్లు లేకపోతే? అందుచేత పనిముట్లు కావాలి.

✡ కుజుడు, దక్షిణ దిశలో ఉన్నటువంటి గ్రహము కుజుడు, అంగారకుడు, పనిముట్లకి అధిపతి, ప్రేతాధిపతి.

-- ప్రేతాధిపతి అంటే పనిముట్లకి అధిపతి. అందుచేత,

ఓం కుజాయ నమః ఓం ప్రేతాధిపతయే నమః

✧ అటు నుంచి నైరుతికి రండి.

## నైరుతి

✡ నైరుతి దిశకు రాహువు అధిపతిగా ఉంటాడు.
ఈ రాహుగ్రహం సూర్యుని యొక్క హరికేశ కిరణాల వల్ల ఏర్పడుతుంది.
ముదురు ఇండిగో (వంకాయ రంగు) రంగు కిరణాలు.

✡ ఇక్కడ మొట్ట మొదటిసారి మనం కుండలినీ శక్తిని ఉపయోగించుకుంటాం.

ॐ కుండలినీ శక్తిని ఎప్పుడు, ఎక్కడ ఉపయోగించుకోవాలో చూడండి.

-- బుద్ధి ద్వారా,

-- సక్రమమైన ఆలోచనల ద్వారా,

-- ఆదర్శం వైపు

-- పనిముట్లతో మీరు రెడీగా ఉంటే అప్పుడు కుండలినీ జాగరణ యొక్క మొదటి మెట్టుకి వస్తాం.

ఓం రతితే నమః ఓం రక్షోధిపతయే నమః

✧ అక్కడ నుంచి పశ్చిమానికి వస్తాం.

**పశ్చిమం**

✡ పశ్చిమదిశకు శనిగ్రహం అధిపతిగా ఉంటాడు.
ఈ శనిగ్రహం సూర్యుని యొక్క విశ్వవ్యచ కిరణాలతో ఏర్పడుతుంది.
లేత ఇండిగో రంగు కిరణాలు. మూలాధార చక్రం.

✡ బుద్ధి ద్వారా సక్రమమైనటువంటి ఆలోచనలను ఆదర్శంతో కలిపి దానికి తగిన పనిముట్లను ఏర్పాటు చేసుకుని శక్తిని పెంచుకున్నాం, కుండలినీని ఆన్ చేశాం. ఆన్ చేసినంత మాత్రాన తొందర పడితే లాభం లేదు.

✡ శనైశ్చరాయ నమః - మీరు అనుకున్నటువంటి ప్రోగ్రామ్‌లు ఒక రోజులోనో, రెండు రోజుల్లోనో జరిగేది కాదు.

-- ఆత్మజ్ఞానం పొందడమనేది ఒక్కొక్కసారి కొన్ని జన్మలు పడుతుంది.

✡ శనైశ్చరాయ నమః - మెల్లి మెల్లిగా నడుస్తాను,
నేను ఏమీ తొందరపడను అనేటటువంటి నిర్ణయము.

ఓం శనైశ్చరాయ నమః ఓం జలాధిపతయే నమః



**వాయువ్యం**

✡ వాయువ్య దిశకు కేతుగ్రహం అధిపతిగా ఉంటాడు.
ఈ గ్రహం సూర్యుని హరికేశ కిరణాలతో ఏర్పడుతుంది.
ఇన్‌ఫ్రా రెడ్ కిరణాలు

✡ కుండలినీ జాగరణలో శ్వాస, ప్రాణశక్తి చాలా ప్రముఖ పాత్ర వహిస్తుంది.
అది కేతుగ్రహం చేస్తుంది.

✡ కేతువు అన్నా, కేతనము అన్నా ఇల్లు అని, శరీరము అని అర్థం.

ఈ శరీరాన్ని ఉపయోగించుకునే ఏదైనా చేయగలం. ఈ శరీరం లేకపోతే ఏం చేయలేమని గుర్తుంచుకొంటూ, ఓం కేతవే నమః

కాని శరీరం ఉండి అందులో ప్రాణం లేకపోతే ఏం లాభం?
అంచేత ఆ దిశకు అధిపతి, ఓం ప్రాణాధిపతయే నమః

ఓం కేతవే నమః ఓం ప్రాణాధిపతయే నమః

**ఉత్తరం**

✡ ఉత్తర దిశకు గురుగ్రహం అధిపతిగా ఉంటాడు.
ఈ గురుగ్రహం సూర్యుని యొక్క ఉదావసు కిరణాలతో ఏర్పడుతుంది.
ఆకాశ నీలి రంగు కిరణాలు.
గురుగ్రహం వల్ల ఆజ్ఞా చక్రం ఏర్పడుతుంది.

✡ ఇంతవరకూ వచ్చాక కాని ఈ డ్రామాలోకి గురువు ప్రవేశించడు.
మనం ఇమ్మీడియేట్‌గా గురువు కావాలంటాం.

✡ రాహువు, కేతువు ద్వారా కుండలినీ జాగరణ చేసుకుంటే తప్ప,
ఉత్తరదిశలో గురువు వచ్చినా మీకు ఉపయోగపడడు.